# మేలుకో ..! ఓటరా ..!

పల్లవి : ఓటు విలువ తెలుసుకో సోదరా
దేశ భవిత మలచుకో సోదరా ..ఓటు..

చరణం: ఎన్నికలను యుద్ధంలో – ఓటే ఒక ఆయుధము
ఓటే ఒక ఆయుధము
ప్రజాస్వామ్య రక్షణలో – ఓటరే కీలకము
ఓటరే కీలకము ..ఎన్నికలను..
ఓటంటే నోటు కాదు సోదరా
ఓటమ్మితే దేశానికి చేటురా ..ఓటంటే.. ..ఓటు..

చరణం: వయోజనులు అందరికీ – ఉంటుంది ఓటు హక్కు
ఉంటుంది ఓటు హక్కు
కుల మత భేదం లేక – ఇస్తారు ఓటు కార్డు
ఇస్తారు ఓటు కార్డు ..వయోజనులు..
ఓటు నీకు లేకపోతే సోదరా
దరఖాస్తును వెంటనే చేయరా ..ఓటు నీకు.. ..ఓటు..

చరణం: ప్రజాస్వామ్య దేశంలో – ప్రజలే పరిపాలకులు
ప్రజలే పరిపాలకులు
ప్రతినిధుల ఎంపికలో – ప్రజల ఓటే తుది తీర్పు
ప్రజల ఓటే తుది తీర్పు ..ప్రజాస్వామ్య..
మందు,డబ్బు, చీరలకు సోదరా
అమ్ముకుంటే ఓటు నీకే చేటురా ..మందు.. ..ఓటు..

చరణం: నాయకులే మాయకులై – ప్రజలే అమాయకులై
ప్రజలే అమాయకులై
పెత్తనాలు చేస్తుంటే – తీర్పు మార్చి రాయాలి
తీర్పు మార్చి రాయాలి ..నాయకులే..
ఒక ఓటు ఒక విలువ సోదరా
ఓటే మన ప్రగతికి బాటరా ..ఒక.. ..ఓటు..

రచన

వి.నాగమూర్తి

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com